
సైన్స్ ఎగ్జిబిషన్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ అనుదీప్, జిల్లా విద్యాశాఖ అధికారి రోహిణి

మానవ జీవితం సైన్స్‌తో ముడిపడి ఉంది

ముషీరాబాద్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): మానవ జీవితం సైన్స్‌తో ముడిపడి ఉందని, సైన్స్‌లేకుంటే సృష్టి అంతా శూన్యమని అన్నారు. శుక్రవారం రాంనగర్‌లోని సెయింట్ పాయిస్ హైస్కూల్‌లో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇన్‌స్పైర్ అవార్డ్స్ మానక్ రాష్ట్రీయ వాల్ వైజ్ఞానిక్ ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. రెండు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమాన్ని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, జిల్లా విద్యాశాఖ అధికారి రోహిణితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో కలెక్టర్ మాట్లాడుతూ.. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో సైన్స్ పట్ల పూర్తి అవగాహన కలిపించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఆధునీక శాస్త్ర, సాంకేతిక రంగాలలో విద్యార్థులు రాణించాలన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి రోహిణి మాట్లాడుతూ... సైన్స్‌ఫెయిర్‌కు 1200 నమూనాలు వచ్చాయని తెలిపారు. ఇందులో ప్రధానమైనవి 150 నమూనాలను ఎంపిక చేశామని తెలిపారు. వీటిని 88 ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులు, 62 ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులు తయారు చేశారని తెలిపారు. నమూల ప్రదర్శన శనివారం వరకు కొనసాగుతుందని తెలిపారు. వివిద రంగాలకు చెందిన సైన్‌టిస్టులు, విద్యర్థులు తయారు చేసిన నమూనాలను పరిశీలించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ విద్యామండలి డిప్యూటీ డీఈవోలు చిరంజీవి, శ్యాముల్‌రాజ్, విద్యాశాఖ అధికారులు ధర్మేందర్, స్వరూపారాణి, జయలక్ష్మి భారతి, ముషీరాబాద్ తహసీల్దార్ రాణాప్రతాప్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

● సన్మానం



అంబర్‌పేటకు చెందిన కాలపరిమితి తీరిన వాహనాలను స్క్రాబ్ చేసేందుకు అనుమతి పొందిన రిషబ్ సోమానిని అభినందిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ జ్ఞాపికను అందజేసి సన్మానించారు.

- ముషీరాబాద్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి)

సీఎం రేవంత్‌రెడ్డి పేదల పక్షపాతి

ముషీరాబాద్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): సీఎం రేవంత్‌రెడ్డి పేదల పక్షపాతి అని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. అరవింద్ కుమార్ యాదవ్ అన్నారు. శుక్రవారం యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నూతనంగా నియమితులైన అరవింద్ కుమార్ యాదవ్‌ను భోలక్‌పూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జఫీర్ ఉద్దీన్, సీనియర్ నాయకుడు అల్లాఉద్దీన్ తదితరులు కలిసి సన్మానించారు.

ముషీరాబాద్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా అజయ్

కవాడిగూడ, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి): ముషీరాబాద్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో ఉపాధ్యక్షుడిగా కవాడిగూడకు చెందిన ఈసరి అజయ్ రెండోసారి ఎన్నికయ్యారు. తన ఎన్నికకు సహకరించిన కాంగ్రెస్ నేత అభిషేక్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

అత్యవసర సర్వీసులపై విద్యార్థులకు అవగాహన

ముషీరాబాద్, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి): ముషీరాబాద్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం విద్యార్థులకు అత్యవసర సేవాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ గుండెపోటు, మూర్ఛ తదితర వాటిపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని అన్నారు.

'దంత సంరక్షణతో సంపూర్ణ ఆరోగ్యం'

ముషీరాబాద్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): దంత సంరక్షణతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని గాంధీ ఆస్పత్రి రిటైర్డ్ డెంటల్ సర్జన్‌డాక్టర్ ఓ నాగేశ్వర్‌రావు అన్నారు. శుక్రవారం భోలక్‌పూర్‌లోని ప్రభుత్వ బాలికల వసతి గృహంలో డాక్టర్ రావూస్ ఓరల్ హెల్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకోని బాలికలకు ఉచిత దంత పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పుస్తకాలు, పండ్లు పంపిణీ చేశారు.

కనులపండువగా సుబ్రహ్మణ్యషష్టి పూజలు

చిక్కడపల్లి, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీక్రాస్‌రోడ్‌లోని శ్రీ లక్ష్మీగణపతి దేవాలయం ఆవరణలోని సుబ్రహ్మణ్యస్వామి మందిరంలో శుక్రవారం సుబ్రహ్మణ్యషష్టి పూజలు కనులపండువగా జరిగాయి. సుబ్రహ్మణ్యషష్టి పర్వదినం సందర్భంగా ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు అభిషేకాలు, అనంతరం స్వర్ణ పుష్పార్చనలు జరిగాయి. ఈ సందర్భంగా శ్రీ సుబ్రహ్మణ్య మూలమంత్ర హోమం నిర్వహించారు. కార్యక్రమాల్లో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

జాతీయ స్కూల్ కబడ్డీ టోర్నమెంట్‌కు నాగేష్ ఎంపిక



బర్కత్‌పుర, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): హరియాణా రాష్ట్రంలోని బీవానీలో ఈనెల 7 నుంచి 11 వరకు జరగనున్న జాతీయ స్కూల్ కబడ్డీ టోర్నమెంట్‌కు కాచిగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఏ.నాగేష్ ఎంపికయ్యారు. ఇటీవల మహబూబ్‌నగర్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్ 19 బాలుర కబడ్డీ టోర్నమెంట్‌లో హైదరాబాద్ జిల్లా జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించిన నాగేష్ జట్టును రెండో స్థానంలో నిలిపారు. ప్రభుత్వ కళాశాలలో సీఈసీ రెండవ సంవత్సరం చదువుతున్న నాగేష్ జాతీయ స్థాయికి ఎంపిక కావడం పట్ల కాచిగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. చిరంజీవి, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బి.లక్ష్మయ్య అభినందించారు.


సన్మానగ్రహీతలతో తెలుగు వర్సిటీ వీసీ నిత్యానందరావు తదితరులు

సామాజిక సేవ అలవర్చుకోవాలి

చిక్కడపల్లి, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి): సాహితీవేత్తలు సాహిత్యంతో పాటు సామాజిక సేవ కూడా అలవర్చుకోవాలని తెలుగు యూనివర్సిటీ వీసీ డా. వెలుదండ నిత్యానందరావు సూచించారు. అఖిల భారతీయ భాషా సాహిత్య సమ్మేళన్(ఏబీబీఎస్ఎస్) తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో జాతీయ అవార్డుగ్రహీతల అభినందన సభను అశోక్‌నగర్ వెల్ఫేర్ సెంటర్‌లో సంస్థ కార్యదర్శి టి. చక్రవర్తి పర్యవేక్షణలో నిర్వహించారు. ఏబీబీఎస్ఎస్ జాతీయ శాఖ నిర్వహించిన జాతీయ సాహిత్య సమ్మేళనంలో జాతీయ అవార్డులు పొందిన పులివర్తి కృష్ణమూర్తి, ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, గోపాలకృష్ణ, చిదంబరం, లింగయ్య, కాశీవిశ్వేశ్వరరావు, మాధవరావు, ప్రసన్నకుమారి, బద్రినాథ్‌గౌడ్, బండారుపల్లి రామచంద్రరావు, వైరాగ్యం ప్రభాకర్‌లను తెలుగు యూనివర్సిటీ వీసీ ఆచార్య వెలుదండ నిత్యానందరావు సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ బైసా దేవదాసు, ఏబీబీఎస్ఎస్ తెలంగాణ శాఖ మహిళా విభాగం అధ్యక్షురాలు గోళ్ళమూడి పద్మావతి, కడారి సత్యమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు ఉద్యోగి ఆత్మహత్య

బర్కత్‌పుర, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి): ఓ ప్రైవేటు ఉద్యోగి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన కాచిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన ప్రకారం.. నిజామాబాద్‌కు చెందిన సోహైల్(30) ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ నింబోలి అడ్డాలోని స్నేహితుల గదిలో ఉంటున్నాడు. శుక్రవారం రాత్రి రూమ్‌లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న కాచిగూడ పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియాకు మార్చురీకి తరలించారు. ఆత్మహత్యకు కారణాలు తెలియరాలేదు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.


లోయర్ ట్యాంక్‌బండ్‌పై అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న టీజేఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం తదితరులు


లోయర్ ట్యాంక్‌బండ్‌లో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీజేపీ మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ తదితరులు


అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వివేక్, మాలల హక్కుల ఐక్యవేదిక జేఏసీ చైర్మన్ చెరుకు రాంచందర్ తదితరులు


విద్యానగర్‌లోని ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న టీఎస్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్, వెంకటేష్, శ్యామ్‌రావు తదితరులు

అంబేడ్కర్‌కు ఘన నివాళి

బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని ముషీరాబాద్, అంబర్‌పేట నియోజకవర్గాల్లో ఆయా పార్టీల నాయకులు, ప్రజా, దళిత సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజా, దళిత సంఘాల ప్రతినిధులు పాల్గొని అంబేడ్కర్ చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

- ముషీరాబాద్/అంబర్‌పేట జోన్ బృందం, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి)


రాంనగర్ డివిజన్ హరినగర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న కార్పొరేటర్ కె.రవిచారి, నాయకులు


భోలక్‌పూర్‌లో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నేత ముఠా జైసింహ, పార్టీ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు, నాయకులు


లోయర్ ట్యాంక్‌బండ్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నేత ఎమ్మెన్ శ్రీనివాస్‌రావు తదితరులు


అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న బీఆర్ఎస్ నగర నాయకుడు సిరిగిరి శ్యామ్ తదితరులు


చెన్నారెడ్డినగర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నేతలు దాసోజు నాగభూషణంచారి, రాజు, అజయ్‌కుమార్


బర్కత్‌పురలోని బీజేపీ నగర కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు గౌతమ్‌రావు, కార్పొరేటర్లు ఉమాదేవి, అమృత


అంబర్‌పేట శ్రీరమణ చౌరస్తాలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కృష్ణగౌడ్ తదితరులు


అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు ఉష్షశ్రీ శ్రీకాంత్‌గౌడ్, శ్రీధర్‌గౌడ్ తదితరులు


అంబర్‌పేట శ్రీరమణ చౌరస్తాలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకుడు జె.దశరథ్ తదితరులు


కాచిగూడ డివిజన్ లింగంపల్లి చౌరస్తా వద్ద అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న కార్పొరేటర్లు ఉమాదేవి, బీజేపీ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్‌యాదవ్



ముషీరాబాద్ డివిజన్ వినోభా నగర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ముషీరాబాద్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, నాయకులు


కవాడిగూడ పూల్‌బాగ్‌లో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ జి.రచనశ్రీ తదితరులు


అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డాక్టర్ బీ.ఆర్.అంబేడ్కర్ విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్ విష్ణుప్రియ, అధ్యాపకులు


నల్లకుంట సత్యానగర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న కాంగ్రెస్ నాయకుడు మురళీకృష్ణ, నాయకులు


చిక్కడపల్లి లైబ్రరీ వద్ద అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు ప్రఫుల్ రాంరెడ్డి, రాజేష్, ప్రముఖ కవి, రచయిత మాష్టార్జీ తదితరులు


అంబర్‌పేటలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీజేపీ సెంట్రల్ జిల్లా ప్రధానకార్యదర్శి సి.కృష్ణాగౌడ్ తదితరులు


అరుంధతినగర్ బస్తీలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీజేపీ సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ వినయ్‌కుమార్ తదితరులు


దోమలగూడలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ కార్పొరేటర్ వి శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ నగర నాయకులు కల్పగోపీ తదితరులు

ఎమర్జెన్సీని తలపిస్తున్న కాంగ్రెస్ పాలన

● ఎమ్మెల్యే ముఠా గోపాల్


ఎమ్మెల్యే ముఠా గోపాల్‌ను హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు


గృహనిర్బంధంలో ముఠా జైసింహ

రాంనగర్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పాలన ఆనాటి ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీని తలపిస్తుందని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, బీఆర్ఎస్ నాయకుడు ఎం.నాగేష్ ముదిరాజ్ ఆరోపించారు. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి అరెస్ట్‌కు నిరసనగా ట్యాంక్‌బండ్‌పై డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద బీఆర్ఎస్ ఆందోళనకు పిలుపునిచ్చిన నేపథ్యంలో బీఆర్ఎస్ నేతలను పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే ముఠా గోపాల్, బీఆర్ఎస్ నాయకుడు ఎం.నాగేష్ ముదిరాజ్‌లను శుక్రవారం ఉదయం పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించడానికి వెళ్లకుండా అక్రమ అరెస్ట్ చేయడం దారుణమని అన్నారు. రానున్న రోజుల్లో ప్రజలే కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెబుతారని వారు హెచ్చరించారు.

అక్రమ గృహనిర్బంధం అప్రజాస్వామికం : జైసింహ

చిక్కడపల్లి, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్ అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించేందుకు వెళ్లనివ్వకుండా గృహనిర్బంధం చేయడం అప్రజాస్వామికమని బీఆర్ఎస్ యువనేత ముఠా జైసింహ అన్నారు. శుక్రవారం గాంధీనగర్ డివిజన్ జవహర్‌నగర్‌లో అంబేడ్కర్‌కు నివాళులు అర్పించేందుకు వెళుతున్న ముఠాజైసింహతో పాటు ఆ పార్టీ నేతలను, కార్యకర్తలను పోలీసులు గృహనిర్బంధం చేశారు. ముఠా జయసింహతో పాటు బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు రాకేశ్‌కుమార్, వల్లాల శ్యామ్‌యాదవ్, శ్రీధర్‌రెడ్డి, వై.శ్రీనివాస్‌రావు, శంకర్‌ముదిరాజ్, శ్రీనివాస్‌రెడ్డి, నేతలు వల్లాల శ్రీనివాస్‌యాదవ్, అరుణ్, ఎర్రం శ్రీనివాస్‌గుప్తా, పున్న సత్యనారాయణ, శ్రీకాంత్ యాదవ్, దీన్‌దయాల్‌రెడ్డి, మహ్మద్ అలీ, సురేందర్, యూనిస, చందు, పాశం రవి, సాయికుమార్, ప్రభాకర్, శ్రీకాంత్‌యాదవ్, సాయియాదవ్ తదితరులు పాల్గొన్నారు.


అంబర్‌పేట డివిజన్ కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు లవంగు ఆంజనేయులు, లత, సునీతను హౌస్ అరెస్ట్ చేసిన అంబర్‌పేట పోలీసులు

- అంబర్‌పేట, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి)


గోల్నాక డివిజన్ కార్పొరేటర్ దూసరిలావణ్య శ్రీనివాస్‌గౌడ్, పార్టీ సీనియర్ నాయకుడు దూసరి శ్రీనివాస్‌గౌడ్‌లను హౌస్ అరెస్టు చేసిన నల్లకుంట పోలీసులు

- గోల్నాక, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి)

'రెవెన్యూ ఉద్యోగులను వెనక్కి తీసుకువచ్చేందుకు కృషి'

రాంనగర్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): గ్రామ స్థాయిలో రెవెన్యూ వ్యవస్థను తిరిగి వ్యవస్థీకరించి పూర్వ రెవెన్యూ ఉద్యోగులను వెనక్కి తీసుకువచ్చే విధంగా కృషి చేస్తానని తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి అన్నారు. గత ప్రభుత్వంలో వార్డు ఆఫీసర్లుగా నియమితులైన పూర్వ వీఆర్‌ఏలను కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామస్థాయి రెవెన్యూ వ్యవస్థలో ఉద్యోగులుగా తీసుకోవాలనే డిమాండ్‌తో శుక్రవారం సుందరయ్యవిజ్ఞాన కేంద్రంలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి, డిప్యూటీ కలెక్టర్ల సంఘం ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, టీఆర్ఈఎస్ఏ ప్రధాన కార్యదర్శి గౌతమ్‌కుమార్ హాజరై మాట్లాడారు. ఉద్యోగుల సంఘాలు వ్యవస్థల మేలుకోరుకోవాలని వ్యవస్థలు బావుంటేనే ఉద్యోగులు బాగుంటారని అన్నారు. వార్డు ఆఫీసర్ల సంఘం నాయకుడు రమేష్ బహదూర్ మాట్లాడుతూ తమను బలవంతంగా ఇతర శాఖలకు బదిలీ చేయడం అన్యాయమన్నారు. మాతృశాఖ అయిన రెవెన్యూకు వెళ్లేవరకురరూ విశ్రమించమని, ఆ దిశగా ప్రభుత్వాన్ని ఒప్పించే బాధ్యత లచ్చిరెడ్డి తీసుకురావాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో నాయకులు మల్లారం అర్జున్ లింగరాజు, ప్రియాంక రెడ్డి, కోటేశ్వరరావు, లక్ష్మీనారాయణ, దుర్గం శ్రీనివాస్, జనార్దన్, అంజమ్మ, ఝాన్సీ, ప్రభాకర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జనవరి 27నుంచి జాతీయ లఘు చిత్రోత్సవాలు

రాంనగర్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): దేశవ్యాప్తంగా అనంతపుర ఫిలిం సొసైటీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న 7వ జాతీయ లఘు చిత్రోత్సవం అనంత షార్ట్ ఫిలిం ఫెస్టివల్ దాశరథి ఫిలిం సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. శుక్రవారం సుందరయ్యవిజ్ఞాన కేంద్రంలో జరిగిన సమావేశంలో దాశరథి ఫిలిం సొసైటీ అధ్యక్షుడు ఎస్.వినయ్‌కుమార్, ఉపాధ్యక్షుడు భూపతివెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి బి.డి.ఎల్.సత్యనారాయణ, రీజినల్ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ డి.జి.కె.పావని, అనంతపురం ఫిలిం సొసైటీ అధ్యక్షుడు రషీద్ పాషా జాతీయ లఘు చిత్రోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ జాతీయ లఘు చిత్రోత్సవాలు - 2025 అనంతపురంలో జనవరి 27న ప్రారంభమవుతాయని తెలిపారు. 28, 29వ తేదీలలో ఫిల్మ్ మేకింగ్ సదస్సులు, శిక్షణా కార్యక్రమాలు, లఘు చిత్రాల ప్రదర్శనలు ఉంటాయని తెలిపారు. ఫిబ్రవరి 2వ తేదీన అవార్డు కార్యక్రమం ముగుస్తుందని వారు తెలిపారు. లఘు చిత్రాల దరఖాస్తులను కాంపిటీషన్, నాన్ కాంపిటీషన్ రెండు కేటగిరీలలో స్వీకరించడం జరుగుతుందన్నారు. ఈ దరఖాస్తులను జనవరి 20వ తేదీలోపు సమర్పించాలని, ఇతర వివరాలకు ఫోన్ నం.9676350681లో సంప్రదించాలని వారు కోరారు.

నేటి నుంచి హరికథా మహోత్సవాలు

రాంనగర్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): హరికథా పితామహ ఆదిభట్ల నారాయణదాసు 160, నేతి లక్ష్మీనారాయణ భాగవతుల 126వ జయంతి హరికథా మహోత్సవాలు ఈనెల 7 నుంచి 12వ తేదీ వరకు నల్లకుంట మెయిన్ రోడ్‌లోని శ్రీశృంగేరీ శంకరమఠం ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు కార్యక్రమం కన్వీనర్ యనమండ్ర వెంకటకృష్ణయ్య తెలిపారు. 7న భక్తప్రహ్లాద వై.శిఖామణీ భాగతారిణి, 8న భక్త మార్కండేయ జి.మునిలక్ష్మి భాగతారిణి, 9న ద్రౌపదీ స్వయంవరం ఎన్.చిరంజీవాచార్యులు భాగవతం, 10న భక్త అంబరీష భారతి భాగతారిణి, 12న శ్రీరామ సామ్రాజ్య పట్టాభిషేకం బుర్రా పద్మనాభశర్మ భాగవతుల హరికథా గాన కార్యక్రమం జరుగుతుందని ఆయన తెలిపారు.

'ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి'

చిక్కడపల్లి, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా డేట్ ఆఫ్ పాయింట్స్ ప్రకటించాలని, ఆర్టీసీలో యూనియన్‌లను అనుమతించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్‌లకు ఆర్టీసీ తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్(టీజేఎంయూ) ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్ విజ్ఞప్తి చేశారు. పరిగి ఎమ్మెల్యే డా. రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో సచివాలయంలో సీఎంను, మంత్రిని హనుమంతు ముదిరాజ్ కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు డీవీకే రావు తదితరులు పాల్గొన్నారు.

'బంద్‌లో ఆటో డ్రైవర్స్, వర్కర్స్ యూనియన్ పాల్గొనడం లేదు'

బర్కత్‌పుర, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): కొన్ని యూనియన్లు ఈనెల 7న చేపట్టనున్న ఆటోబంద్‌లో ఐఎన్‌టీయూసీ అనుబంధ తెలంగాణ రాష్ట్ర ఆటో డ్రైవర్స్, వర్కర్స్ యూనియన్ పాల్గొనడం లేదని ఆ యూనియన్ ప్రధాన కార్యదర్శి గోదా మల్లేష్‌గౌడ్, నగర అధ్యక్షుడు ఎస్.దయానంద్ తెలిపారు. ఆటోడ్రైవర్లను పక్కదారి పట్టించడానికే కొన్ని యూనియన్‌లు బీఆర్ఎస్ పార్టీకి అనుబంధంగా వ్యవహరిస్తూ ఈ ఆటో బంద్ నిర్వహిస్తూ అయోమయం సృష్టిస్తున్నారని ఆరోపించారు. శుక్రవారం ఐఎన్‌టీయుసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కిగౌడ్‌లు త్వరలో ఆటో యూనియన్ నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.

బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి


మల్లికార్జునఖర్గేకు పూలబొకే అందజేస్తున్న బాల్‌రాజ్‌గౌడ్, వెంకన్నగౌడ్

రాంనగర్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థలలో బీసీల జనాభా ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గేను తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగౌని బాల్‌రాజ్‌గౌడ్, రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్నగౌడ్‌లు కోరారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గేను కలిసి వినతిపత్రం సమర్పించారు. శుక్రవారం చిక్కడపల్లిలోని సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాలగౌని బాల్‌రాజ్‌గౌడ్ మాట్లాడారు. తెలంగాణలో తిరిగి కల్లుగీత వృత్తిపై నిర్బంధం కొనసాగుతుందని, తక్షణమే గౌడ్‌లపై జరుగుతున్న దాడులను అరికట్టాలని మల్లికార్జునఖర్గేకు విన్నవించినట్లు తెలిపారు. తెలంగాణలో సమగ్ర బీసీ కులాల సర్వేను నిర్వహిస్తున్నందుకు రాహుల్‌గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే, సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు ఎం.మహేష్‌కుమార్‌గౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

గిరిజనులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి


బండి సంజయ్‌ని కలిసిన ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థి సంఘం నేతలు

కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్లలో అమాయక గిరిజనులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని శుక్రవారం ఢిల్లీలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ని ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థి సంఘం నేతలు కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు నరసింహా నాయక్ మాట్లాడుతూ అరెస్ట్ చేసిన అమాయక గిరిజనుల వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.